

## అనతి కాలంలోనే అరుదైన వైద్య సేవలు

**ఖమ్మం జిల్లాలో తొలి** మహిళా ఎండో క్రైనాలజిస్టు, దయాబెటాలజిస్టుగా డా.కావ్య చంద్ యాలమూడి ఆధ్వర్యంలో అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు గాను సరిగ్గా ఏడాది కిందట 2022 ఫిబ్రవరి12న ఖమ్మం గుమ్మంలో డా.పులిపాటిప్రసాద్ కాంప్లెక్స్, ఓవర్ బ్రిడ్జి పక్కన ప్రారంభించిన కావ్య హాస్పిటల్స్ అనతి కాలంలోనే అరుదైన వైద్యసేవలు అందించి జిల్లా ప్రజలకు చేరువైంది. షుగర్, బీపీ, థైరాయిడ్ చికిత్సలో ఆధునిక వైద్యం అందిస్తూ మొదటి సంవత్సరంలో ఒక్క డెత్ కేసు కూడా లేకుండా డా.కావ్యచంద్ యాలమూడి తన ప్రస్థానాన్ని అద్భుతంగా ముందుకు తీసుకెళుతున్నారు. హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామ నాగేశ్వరరావు డా.కావ్యచంద్‌ను అభినందించి జిల్లా ఆడ బిడ్డగా ఉమ్మడి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజా వైద్యశాలగా వెలు గొందాలని ఆశీర్వదించినట్టే తొలి ఏడాదిలో అద్భుతమైన వైద్య సేవలు అందించి నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు(కోదాడ, అశ్వారావుపేట, ఖమ్మం) ప్రాంతాల్లో అవుట్ రిచ్ క్లినిక్స్‌ను విజయవంతంగా నిర్వహిస్తూ డా.కావ్యచంద్ తన వైద్య వృత్తిని మరింత ముందుకు తీసుకెళుతున్నారు. తొలి ఏడాదిని పూర్తిచేసుకుని రెండో వసంతంలోకి అడుగు పెడుతున్న శుభవేళ డా.కావ్య **కెరటం న్యూస్**కు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలిపిన వివరాలు ఆమె మాటల్లోనే...

(వనం నాగయ్య- కెరటం న్యూస్) :

# కావ్య హాస్పిటల్స్..

## ఎండో క్రైనాలజీ వైద్య సేవల్లో ప్రభంజనం



- దిగ్విజయంగా తొలి వసంతం పూర్తిచేసుకున్న ఎమర్జెన్సీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
- ఖమ్మం జిల్లాలో తొలి మహిళా ఎండో క్రైనాలజిస్టు ఫిజీషియన్‌గా డా.కావ్యచంద్ యాలమూడి

### రోగులను కంటికి రెప్పలా కాపాడుతున్న కావ్య హాస్పిటల్స్..

కావ్యహాస్పిటల్స్ ఎండీ డా.కావ్యచంద్ యాలమూడి ఖమ్మం జిల్లా ఆడబిడ్డగా ఎండోక్రైనాలజీ, క్రిటికల్ కేర్ స్పెషలిస్టుగా, దయాబెటాలజిస్టుగా, కన్సల్‌టెంట్ ఫిజీషియన్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లా వైద్య రంగంలో 'నేనున్నాను..' అంటూ తన కంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఖమ్మం జిల్లాతో పాటు చుట్టు పక్కల జిల్లాలకు చెందిన రోగులకు నిత్యం అందుబాటులో ఉంటూ తమ హాస్పిటల్స్‌కు వచ్చే అందరికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రధానంగా అవుట్ పేషెంట్ సర్వీస్, ఐసీయూ, 24గంటల ఫార్మసీ, ఎమర్జెన్సీ, జనరల్ వార్డ్స్, స్పెషల్ రూమ్‌లు,







24గంటల ల్యాబ్, ఎక్స్‌రే, ఆక్సీజన్ సౌకర్యం, ప్రత్యేకంగా అంబులెన్స్ లాంటి సౌకర్యాలతో తులతూగుతూ రోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. మొట్ట మొదటి ఏడాది కాలంలో ఒక్కటంటే ఒక్కటి కూడా డెత్ కేసుకు తావు లేకుండా తమ జైత్రయాత్రను కొనసాగిస్తున్నారు. అధిక షుగర్ సమస్యలు, విషజ్వరములు, డెంగ్యూ, మలేరియా, పాయిజనింగ్ కేసులు, మూర్ఛవ్యాధి, గ్యాస్ట్రబుల్, క్రిటికల్‌కేర్ కేసులు, రక్తస్రావం, కీళ్లవాతం, దీర్ఘకాలిక వ్యాధులు, థైరాయిడ్ సమస్యలు, చర్మ సమస్యలు, కిడ్నీ సమస్యలు, తదితర వ్యాధులకు డా.కావ్య తన వైద్య సేవలు అందిస్తూ తమ హాస్పిటల్‌కు వచ్చేవారికి ఆరోగ్యం పంచుతున్నారు.

## ప్రజారోగ్యమే పరమావధిగా వైద్యం పంచుతూ..

డా.కావ్యచంద్ తన హాస్పిటల్ ద్వారా ఉమ్మడి జిల్లా ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అతి తక్కువ ఖర్చుతో అందిస్తూ ప్రజారోగ్యమే పరమావధిగా ముందుకెళుతున్నారు. ఇటీవల జిల్లాలో సుమారు వెయ్యికిపైగా హెల్త్‌కార్డులు తమ హాస్పిటల్ నుండి వివిధ ప్రాంతాలకు చెందిన వారికి జారీచేసి, వారికి ఆరు నెలల పాటు ఉచితంగా కన్సల్‌టేషన్ సేవలు అందిస్తూ అందరి వైద్యురాలిగా గుర్తింపు పొందారు. తొలి ఏడాదిలోనే సుమారు 6,800వరకూ రోగులను పరిశీలించి తన హాస్పిటల్‌ను ప్రజా వైద్యశాలగా మార్చారు. డా.కావ్యచంద్ నాన్నగారు రిటైర్డ్ ఎంఈఓ యాలమూడి రవిందర్, ఆమె మాతృమూర్తి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పారుపల్లి ప్రసూన కుమారి, మరియు కుటుంబసభ్యుల సహకారం, పర్యవేక్షణలో లాభాపేక్షకు తావులేకుండా తమ వద్దకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యంగా తొలి ఏడాది విజయవంతంగా పూర్తిచేసుకున్నారు. ఇటీవల డయాబెటీస్, నాన్ ఆల్కాహోలిక్ ఫ్యాటీ లివర్ డిసీజెస్‌పై చేసిన రీసెర్చ్‌కు గాను డా.కావ్యచంద్‌కు ప్రతిష్టాత్మక ఇండియన్ బుక్ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కింది. గడిచిన 2022లోనే ఏఐడబ్ల్యూఏఏ సంస్థ ఇండియాలోని వంద మంది ప్రతిభావంతులైన మహిళల జాబితాలో డా.కావ్య చంద్‌కు స్థానం కల్పించి ప్రతిష్టాత్మకమైన అవార్డును అందజేశారు. అందరికీ ఆరోగ్యం పంచాలన్న పవిత్రమైన ఆశయంతో జిల్లాలో డయాబెటీస్‌పై ఉచితంగా ప్రచారం గావిస్తూ తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నారు. డైట్ చార్ట్ ద్వారా మందుల్లేకుండా 500మందికి ఇప్పటికే సమగ్ర పర్యవేక్షణతో రోగులకు ఆరోగ్యం పంచుతున్నారు.

## కోమాలోకి వెళ్లిన బాలుడికి ప్రాణంపోసిన డా.కావ్య...

షుగర్ 600దాటిపోయి కోమాలోకి వెళ్లిన సాయిచరణ్ అనే బాలుడిని ఇటీవల కావ్యహాస్పిటల్స్‌కు తీసుకొచ్చారు. అశ్వారావుపేట ప్రాంతానికి చెందిన ఆరు సంవత్సరాల వయసున్న ఆ బాలుడిని పరిశీలించిన డా.కావ్య తన వైద్యం తో కేవలం 12గంటల్లోనే షుగర్‌ను నార్మల్‌కు తీసుకురావడమే కాకుండా పేషెంట్‌ను సాధారణ స్థితికి తీసుకొచ్చారు. కిరన్ భరత్ అనే పేషెంట్ అనే 30ఏండ్ల వయసున్న పేషెంట్‌కు థైరాయిడ్‌తో విపరీతమైన గొంతు థైరాయిడ్ వాపుతో కావ్య హాస్పిటల్‌కు తీసుకురాగా ఎలాంటి సర్జరీ లేకుండా కేవలం మందులతోనే మూడు నెలల కాలంలో పూర్తిగా నార్మల్‌గా తీసుకొచ్చారు. కూసుమంచి మండలానికి చెందిన రాములమ్మ అనే మహిళకు 200బీపీతో పాటు అన్ని ఆర్గాన్స్ పనితీరు తగ్గిపోయి బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అయిపోయి హెమోగ్లోబిన్ కేవలం3శాతం మాత్రమే ఉన్న ప్రమాదకర పరిస్థితుల్లో ఆమెకు వైద్యం అందించి సాధారణ స్థితికి తీసుకొచ్చారు. ఇలా అనేక రకాల రిస్క్ కేసులకు వైద్యం అందించి డా.కావ్య తన కంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారు.



## తియ్యని శత్రువు డయాబెటీస్ పట్ల జాగ్రత్తగా ఉందాం..: డా.కావ్య చంద్ యాలమూడి, (ఎండోక్రైనాలజీ, క్రిటికల్‌కేర్ స్పెషలిస్టు)

**మధుమేహం(షుగర్, డయాబెటీస్) అనేది మనిషి ఆరోగ్యానికి ప్రమాదకరమైంది. కాలు పాదం మొదలుకుని కండ్ల వరకూ అన్ని అవయవాలను చాపకింద నీరులా కబళించే రుగ్మత. అందుకే ఇలాంటి వ్యాధి పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. మా హాస్పిటల్‌ను ప్రారంభించిన తొలి ఏడాదిలో ఆదరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు. మొదటి సంవత్సరంలో మీరిచ్చిన ప్రోత్సాహంతో ఇక నుండి మరిన్ని మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికే ఖమ్మం, కోదాడ, అశ్వారావుపేటలో ఆవుట్ రిచ్ క్లినిక్స్ ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్నాం. రాబోవు రోజుల్లో మరింతగా ప్రజలకు చేరువ అవుతాం. ఫిబ్రవరి 12న జరిగే వార్షికోత్సవ వేడుకలకు అందరూ ఆహ్వానితులేనని డా.కావ్య ఆత్మీయ ఆహ్వానాన్ని అందించారు. సకల చర్మ వ్యాధులకు సురక్షితమైన సేవలు**



